## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న జీహెచ్ఎం బాసిరెడ్డి

ధారూరు, జనవరి 10: విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ బాగా చదువుకోవాలని మోమిన్‌కలాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాసిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మోమిన్‌కలాన్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి మాణిక్యం, ఉపాధ్యాయులు శ్రీనివాస్, అశ్వినీ, సౌజన్య, మల్లేశం, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ సుజాత, నాయకులు రాజు, మహ్మద్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దోమ పెద్ద చెరువు ఆయకట్టు నిర్ధారణ



దోమ, జనవరి 10 : దోమ పెద్ద చెరువు యాసంగి ఆయకట్టు సాగులో భాగంగా మూడు వందల ఎకరాలకు సాగు నీరును వదిలేందుకు నిర్ధారించినట్లు ఇరిగేషన్ వర్క్ ఇన్‌స్పెక్టర్ కేశవులు, డిప్యూటీ తహసీల్దార్ నర్సింహులు అన్నారు. దోమ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం ఉదన్‌రావుపల్లి సమీపంలో ఉన్న దోమ పెద్ద చెరువు ఆయకట్టు సాగు కోసం గతంలో సాగు విస్తీర్ణం తదిత విషయాలను రైతులతో కలిసి చర్చించి మూడు వందల ఎకరాల సాగును నిర్ణయించినట్లు వారు పేర్కొన్నారు. శుక్రవారం చెరువును సందర్శించిన సందర్భంగా వారు మాట్లాడుతూ నీటిని పొదుపుగా వాడుకొని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ రాజిరెడ్డి, ఆర్ఐ సుదర్శన్, రైతులు అంజిలయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ



నవాబుపేట, జనవరి10: గ్రామాలు భాగుంటేనే రాష్ట్రం, దేశం బాగుంటుందని అన్న గాంధీజీ మాటలు అక్షర సత్యాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లిలో రూ. 20లక్షలతో నిర్మించనున్న నూతన పంచాయతీ భవన నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. అలాగే రూ. 20లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అంతకు ముందు మండల ప్రజా పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరం ఆవరణలో పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ రాథోడు గీతాసింగ్, వైస్ చైర్మన్ బలవంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పద్మా వెంకట్‌రెడ్డి, డైరెక్టర్లు నర్సింహరెడ్డి, ఖదీర్, రాజశేఖర్‌రెడ్డి, పంచాయతీ సెక్రటరీ ఉన్నారు.

### విద్యార్థులే ఉపాధ్యాయులుగా..




కులకచర్ల, జనవరి 10 : చౌడాపూర్ మండల పరిధిలోని మరికల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సర్వమంగళ, ఎంఈవో రామచంద్రయ్య, జీహెచ్ఎం భాగ్యవతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం



ధారూరు, జనవరి10: ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం అయిన ఘటన మండల పరిధిలోని నాగారం గ్రామంలో శుక్రవారం జరిగింది. గ్రామానికి చెందిన మున్నూరు అశోక్, మున్నూరు ఫాల్గుణ ఇద్దరు అన్నదమ్ముల ఇల్లు అగ్ని ప్రమాదానికి గురైంది. అశోక్ ఇంటిలో ఉన్న వంట సామగ్రి, బీరువాలోని బట్టలు, పది క్వింటాళ్ల పత్తి కాలిపోయింది. ఫాల్గుణ ఇంట్లో విలువైన వస్తువులు దగ్ధమై పోయాయి. ధారూరు పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలుగా ఆదుకుంటామని వారికి భరోసా కల్పించారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాస్

పరిగి, జనవరి 10: ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని పరిగి డీఎస్పీ శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం రోడ్డు భద్రతపై పరిగిలో విద్యార్థులతో కలిసి పోలీసులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, సురక్షితంగా వాహనం నడిపించడం చాలా ముఖ్యమన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వెనకాల కూర్చున్న వారు సైతం హెల్మెట్ పెట్టుకోవాలని సూచించారు. ఏదైనా ప్రమాదం జరిగినపుడు డ్రైవింగ్ లైసెన్సు ఉంటేనే బీమా సదుపాయం వర్తిస్తుందని చెప్పారు. ట్రాఫిక్ నిబంధనలపై విద్యా ర్థులు తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. రోడ్డుపై స్పీడ్ లిమిట్‌కు అనుగుణంగానే వాహనం నడిపించాలని డీఎస్పీ సూచించారు. కార్యక్రమంలో ఎంవీఐ వీరేంద్రనాయక్, పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ అంతరాయం

కొడంగల్, జనవరి 10: మండలంలోని అన్ని సబ్‌స్టేషన్ల పరిధిలో శనివారం విద్యుత్ అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ శాఖ ఏడీఈ శుక్రవారం ఓ ప్రకట నలో తెలిపారు. పట్టణంలోని కార్గిల్ కాలనీలో 33 కేవీ లైన్ షిఫ్టింగ్, కొత్త ఫీడర్ పనులు చేపడుతున్న కారణంగా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయ నున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు గుర్తించి సహకరించాలని కోరారు.

### డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పది మందికి జరిమానా

యాలాల, జనవరి10: మండల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పది మందికి జరిమానా, ఒకరికి ఒక రోజు జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ గిరి తెలిపారు. సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఐఏఎస్ ఉమా హారతి ఎదుట శుక్రవారం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు లో పట్టుబడిన పది మందిని హాజరుపర చగా వారిలో 8 మందికి రూ. 1000 చొప్పున, ఒకరికి రూ.1000 జరి మానాతో పాటు ఒక రోజు జైలు శిక్ష, మరొక వ్యక్తికి రూ.2000 జరిమానా విధించినట్లు చెప్పారు.

### రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

పూడూరు,జనవరి 10: లారీ డ్రైవర్ అజాగ్రత్తతో బైక్‌ను ఢీ కొనగా బైక్‌పై ఉన్న వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన చన్గోముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై మధుసూదన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం....హైదరాబాద్ బీజాపూర్ హైవే రోడ్డు మన్నెగూడ నుంచి చేవెళ్ల వైపు లారీ వెళ్తుండగా చేవెళ్ల నుండి మన్నెగూడ వైపు బైక్‌పై సురేశ్ (22) వస్తున్నాడు. పూడూరు మండలం మీర్జాపూర్ స్టేజీ సమీపంలో బైక్‌ను లారీ ఢీ కొట్టగానే అక్కడే మృతి చెందాడు. మృతి చెందిన సురేశ్‌ది వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం, ఈర్లపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి అని ఎస్సై తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టు మార్టం కోసం దవాఖానకు తరలించినట్లు ఆయన వివరించారు.

### మద్యం సేవించి వాహనాలు నడపొద్దు



సిటీబ్యూరో, జనవరి 10(నమస్తే తెలంగాణ): అతివేగంతో డ్రైవింగ్ చేసి ఇంట్లో విషాదానికి కారణం కావొద్దని ఖైరతాబాద్ ఆర్టీవో పురుషోత్తం రెడ్డి అన్నారు. జాతీయ భద్రతా మాసోత్సవంలో భాగంగా బర్కత్‌పూరలోని ఆర్టీసీ బస్ డిపోలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మద్యం సేవించి వాహనం నడపొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మంజుల, డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

## 7న 'వెయ్యి గొంతులు, లక్షడప్పుల' సభ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కులకచర్ల, జనవరి 10 : ఫిబ్రవరి 7న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించే వెయ్యిగొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కులకచర్ల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వై రాములు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగని వెంకట్‌రాములు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాగా మండల ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గాన్ని ఈ నెల 12 న ఆదివారం ఎన్నుకోనున్నట్లు తెలిపారు. ఆ రోజు ఉదయం 10.30లకు సమావేశం ఉంటుందని ఈ సమావేశానికి గ్రామాల్లో ఉన్న ఎమ్మా ర్పీఎస్ నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, కమిటీ సభ్యులు, ఉద్యోగ సంఘాల నాయకులు, అంబేద్కర్ సంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి ఎన్ మొగులయ్య, దళిత యువశక్తి యుజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి గుండుమల్ల నర్సింహులు, ఎమ్మార్పీఎస్ నాయకులు జెట్టిగాళ్ల వెంకటయ్య, యాదగిరి, బాబు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య, భోజనం అందించాలి



విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తున్న ఎంఈవో వెంకట్

దోమ, జనవరి 10 : విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన భోజనం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంఈవో వెంకట్ అన్నారు. మండల పరిధిలోని తిమ్మాయిపల్లి ప్రాథమిక పాఠశాలను శుక్రవారం మండల విద్యాధికారి వెంకట్ సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యా ర్థులకు మధ్యాహ్న భోజనం అందించే విధంగా నిర్వాహకులకు సూచించాలని హెచ్ఎం నర్సింహులును ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



పెద్దేముల్, జనవరి 10 : మండల పరిధిలోని ఇందూర్ గ్రామంలో శుక్రవారం క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు నారాయణరెడ్డి, పటేల్ శ్రీశైలం, నరేందర్, ఉప్పర మల్లేశం, బందెయ్య, వెంకటేశ్, శ్రీనివాస్, శ్రావణ్, బాలు, ప్రమోద్, బాలరాజ్, లొంక నర్సింహులు, రాంరెడ్డి, చంటి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ఫాజోలం పట్టివేత.. ఇద్దరి అరెస్టు

### నగరంలోని కల్లు కాంపౌండ్‌లకు సరఫరా



సిటీబ్యూరో, జనవరి 10(నమస్తే తెలంగాణ): మూతపడిన కోళ్ల ఫారంలో గుట్టుచప్పుడు కాకుండా ఆల్ఫాజోలం మత్తు పదార్థాన్ని తయారు చేసి, నగరంలోని కల్లు కాంపౌండ్‌లకు సరఫరా చేస్తున్న ఓ ముఠా గుట్టును అబ్కారీ ఎస్‌టీఎఫ్ పోలీసులు రట్టు చేశారు. అబ్కారీ ఈడీ వి.బి.కమలాసన్‌రెడ్డి కథనం ప్రకారం.. ఏపీ నుంచి పెద్దఎత్తున నగరానికి ఆల్ఫాజోలం సరఫరా అవుతున్నట్లు సమాచారం అందుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు శుక్రవారం దాచ్‌పల్లి, అద్దంకి, నార్కట్‌పల్లి, మిర్యాలగూడ చౌరస్తా తదితర ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టాయి. ఇందులో భాగంగా అద్దంకి నుంచి నగరం వైపు వస్తున్న మారుతి కారును తనిఖీ చేయగా.. అందులో 700 గ్రాముల ఆల్ఫాజోలం లభించింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న రాజశేఖర్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని విచారించగా.. ఏపీలోని ప్రకాశం జిల్లా, దర్శి తాలుక, ముళ్లమూరు మండలంలోని ఉమామహేశ్వరం అనే మారుమూల గ్రామంలో మూతపడి ఉన్న కోళ్ల ఫారంలో ఆల్ఫాజోలం తయారు చేస్తున్నట్లు తేలింది. నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు ఎస్‌టీఎఫ్ బృందాలు ఆ కోళ్లఫారంపై దాడులు జరిపారు. ఈ దాడుల్లో ఆల్ఫాజోలం తయారు చేస్తున్న చైతన్యకృష్ణను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి 5.535కిలోల ఆల్ఫాజోలం, రసాయన తయారీ పరికరాలను సీజ్ చేశారు. పట్టుబడిన మత్తు పదార్థం విలువ రూ.55లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. అయితే నిందితుడు ఏడు దశల్లో ఉండే ఆల్ఫాజోలంను ఐదు దశల్లో తయారు చేసి సికింద్రాబాద్‌లో కల్లు కాంపౌండ్‌లు నిర్వహించే బిచ్చు వెంకటేశం, కామారెడ్డిలో కల్లు కాంపౌండ్‌లు నిర్వహించే ప్రసాద్‌గౌడ్‌లకు విక్రయిస్తాడని నిందితులు విచారణలో వెల్లడించినట్లు అధికారులు తెలిపారు. నిందితులిద్దరిని అరెస్టు చేసి కల్లు కాంపౌండ్‌లకు సరఫరా చేస్తున్న బిచ్చు వెంకటేశం, ప్రసాద్‌గౌడ్‌లపై కేసులు నమోదు చేసినట్లు ఈడీ కమలాసన్‌రెడ్డి తెలిపారు. ఎస్‌టీఎఫ్ ఈఎస్ నంద్యాల అంజిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడుల్లో సీఐ నాగరాజు బృందం పాల్గొన్నది.

## రెడిమిక్స్ లారీ బోల్తా..

### క్యాబిన్‌లో ఇరుక్కుని డ్రైవర్ మృతి

శేరిలింగంపల్లి, జనవరి 10: అతివేగంగా వెళ్తున్న ఓ రెడిమిక్స్ లారీ అదుపుతప్పి బోల్తా కొట్టిన సంఘటనలో లారీ క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్ తీవ్ర గాయాలతో మృతి చెందిన సంఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం... జార్ఖండ్ రాష్ట్రం రామ్‌ఘర్ పరిధిలోని మురుబండ స్వార్థి బోరోబింగ్‌కు చెందిన కులదీప్‌కుమార్(34), బతుకుదెరువు నిమిత్తం నగరానికి వలస వచ్చి రెడిమిక్స్ లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. కాగా, గురువారం అర్ధరాత్రి రెడిమిక్స్ లారీని నడుపుతూ వట్టినాగులపల్లి నుంచి గోపన్‌పల్లి వైపు వస్తున్నాడు. అతివేగంగా నడపడంతో మార్గ మధ్యలో ఎన్‌టీఆర్‌నగర్ ప్రణీత్ విల్లాస్ వద్ద గల మూలమలుపులో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో రెడిమిక్స్ లారీ క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్ కులదీప్‌కుమార్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలికి చేరుకుని మృతదేహాన్ని క్యాబిన్ నుంచి బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి



విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న తసీల్దార్ విజయ్‌కుమార్

కొడంగల్, జనవరి 10: ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారం విద్యార్థులకు పూర్తి నాణ్యతతో కూడిన, పౌష్టికాహారాన్ని అందించే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తహసీల్దార్ విజయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని కస్తూర్బా పాఠశాలను ఎంపీడీవో ఉషశ్రీతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే భోజన వసతులను, ఆహార వస్తువుల నాణ్యతను, పరిసరాల శుభ్రతలను, రికార్డులను అధికారులు పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అనే అంశాన్ని విద్యార్థులతో నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వో శ్రవంతితో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయవృత్తి భిన్నమైనది..



పదవీ విరమణ పొందిన రాంఘవేంద్రచారిని సన్మానిస్తున్న దృశ్యం

పూడూరు, జనవరి 10: సమాజంలో అని వృత్తులకంటే ఉపాధ్యాయ వృత్తి భిన్నమైనదని ఎంఈవో సాయిరెడ్డి, ఎంపీడీవో సత్తయ్య పేర్కొన్నారు. శుక్రవారం పూడూరు మండలం అంగడి చిట్టంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాఘవేంద్రచారి పదవీ విరమణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా ర్థులను మంచి మార్గంలో పెట్టి ఉన్నత శిఖరాలకు ఎదిగేలా చేసేది ఉపాధ్యాయుడేనన్నారు. కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు మల్లారెడ్డి, అష్టావధాని ఎం.అంజయ్య, శశికాంత్‌కులకర్ణి, అక్బర్, మాజీ సర్పంచులు ఎండి.షకీల్, యు. నవీన్, బి.జయమ్మ, శైలజ, నాగమణి, శివకుమార్, బండల అంజయ్య, చెన్నయ్యగౌడ్, బి.రవి, బి.విఠలయ్య, ఎస్.యాదవరెడ్డి ఉన్నారు.

### క్యాలెండర్ ఆవిష్కరణ




మర్పల్లి, జనవరి 10 : మండల కేంద్రంలో టీయూటీఎఫ్ 2025 క్యాలెండర్‌ను ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణరెడ్డి, సుదర్శన్ శుక్రవారం అవిష్కరించారు.. కార్యక్రమంలో ఎంఈవో అంజిలయ్య మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రెడ్యా రాథోడ్, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, నరసింహా రెడ్డి పాల్గొన్నారు. అలాగే పీఆర్‌టీయూ 2025 క్యాలెండర్‌ను ఆ శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ప్రేమ్ కుమార్, నీలకంఠం, ఎంపీడీవో రాజమల్లయ్య, ఎంఈవో అజిలయ్య, తహసీల్దార్ మునిరొద్దీన్, ఎస్సై సురేశ్‌తో కలి సి అవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లాలయ్య తదితరులు పాల్గొన్నారు.



పెద్దేముల్, జనవరి 10 : మండల పరిధిలోని మర్పెల్లి గేటు వద్ద శుక్రవారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, డ్రైవింగ్ లైసెన్స్ తప్పని సరిగా ఉండాలన్నారు. సీట్ బెల్టు , హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలు జరిగినా ప్రాణ నష్టం నివారించవచ్చని వీటిని కచ్చితంగా పాటించేలన్నారు.

### క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



కులకచర్ల, జనవరి 10 : చౌడాపూర్ మండల కేంద్రంలో గ్రామ యువజన సంఘాల నాయకుల, వ్యాపార వేత్తల, రాజకీయ నాయకుల సహకారంతో నిర్వహించే క్రికెట్ టోర్నమెంటును బీఆర్ఎస్ మండల నాయకుడు మఠం రాజశేఖర్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి, గ్రామ పెద్దలు పాల నర్సింహులు, మాజీ ఉప సర్పంచ్ శివకుమార్, దాసు, గౌస్, అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.



దోమ, జనవరి 10: మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రం ఆవరణలో శుక్రవారం మండల విద్యాధికారి వెంకట్, మండల అభివృద్ధి అధికారి మహేశ్‌బాబు టీఎస్‌యూటీఎఫ్ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు వసురాం, తహ సీల్దార్ పురుషోత్తం, మండల కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి ముత్యప్ప, మండల కార్యదర్శి జంగయ్య, మండల కార్యవర్గ సభ్యులు మేగ్య, మల్లేశం, రవికుమార్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.